





TS-20-0147370

# మన మాట

TELANAGANA సంపుటి 7 సంచిక 206

ప్రతి పదం ప్రజల పక్షం



S tv SANDESH

ప్రతి మాట విలువైనది - ప్రతి దృశ్యం అరుదైనది



బుధవారం | 14 జనవరి | 2026 | పేజీలు : 12

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA






# భక్తి మార్గం తోనే సమాజంలో మంచి మార్పు

- దారి తప్పుతోన్న సమాజం - విచక్షణ కోల్పోతున్న జనం
- ఎక్కడ చూసినా నిత్యం దారుణాలు, నిరంతరం ఘోరాలు
- మరి.. ప్రశాంత వాతావరణం సాధ్యమేనా?
- శాంతియుతమైన మైండ్ సెట్ కోసం ఏం చేయాలి?
- ఆధ్యాత్మికతకు సరికొత్త నిర్వచనం ఇస్తోన్న మార్గదర్శకుడు

సమాజం వేగంగా పరిణామం చెందుతోంది. మంచి కంటే చెడు ఎక్కువగా వ్యాప్తి జరుగుతోంది. ఎక్కడ చూసినా గొడవలు, కొట్లాటలు, దాడులు, ప్రతిదాడులు, మోసాలు, హత్యలు, ఆత్మహత్యలు, అత్యాచారాలు లేని ప్రాంతం గానీ, వీటి గురించి వినబడని రోజు గానీ ఉండటం లేదు. మీడియా చూసినా, సోషల్ మీడియా గమనించినా ఇవి లేకుండా రోజు గడవడం లేదు. వీటన్నింటికీ కారణం మనుషుల్లో ఆలోచనలు మారిపోతున్నాయి. ధృఢమైన ఆలోచనలు, ధృఢమైన మానసిక పరిస్థితులు లేకుండా పోతున్నాయి. ఎవరిని చూసినా సున్నితత్వం పెరిగిపోతోంది. మనకు నచ్చని, మనం ఊహించనిది ఏది జరిగినా తట్టుకోలేకపోతున్నారు. జనం అత్యంత సున్నితంగా మారిపోతున్నారు. ముఖ్యంగా యువతలో ఈ ధోరణి పెరిగిపోతోంది. ఫలితంగా విపరీత ధోరణులు చోటు చేసుకుంటున్నాయి. ప్రతి చిన్నదానికీ అవసరమైన దానికంటే ఎక్కువగా ప్రతిస్పందనలు కనిపిస్తున్నాయి. ఫలితంగా నేరాలు, ఘోరాలు, దారుణాలు పెరిగిపోతున్నాయి.మరి.. ఇలాంటి వాటన్నింటికీ చెక్ పెట్టాలంటే ఎలా? వీటినుంచి ప్రజలు ప్రశాంతమైన వాతావరణంలో, ప్రశాంతమైన మైండ్ సెట్ తో జీవనం కొనసాగించాలంటే ఏం చేయాలి? హైదరాబాద్ ప్రగతి నగర్ కు చెందిన చిట్ల దివాకర్ మదిని కూడా నిత్యం ఇవే ఆలోచనలు తొలచి వేస్తున్నాయి. పూర్తిగా సమాజాన్నే మార్చే శక్తి తనకు లేకున్నా.. తన పరిధిలో ఉడతా భక్తి సాయం తప్పనిసరిగా చేయగలనన్న ఆలోచన వచ్చింది. వచ్చిందే తడవుగా.. మూడేళ్ల





నుంచి తాను ఒక కొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. సమాజంలోని మనుషుల ఆలోచనలు మారాలని, తద్వారా ఆరోగ్యక రమైన సమాజాన్ని చూడాలని ఆయన కలలుగంటున్నారు. మరి.. చిట్ల దివాకర్ ప్రస్థానం ఏంటి? పై విపరీత ధోరణులకు ఆయన అనుసరిస్తున్న





రెమెడీ ఏంటి? పూర్తి వివరాలు చూద్దాం...


సాధారణంగా రాజకీయ నాయకుడంటే.. ప్రజలను ఆకట్టుకోవాలి. ప్రత్యర్థుల ప్రతికూల తలపై ప్రచారం చేయాలి. ఓటర్లలో తనకు బలం పెంచుకోవాలి. ఎన్నికల సమయంలో అయితే, గెలుపు మాత్రమే టార్గెట్ గా పెట్టుకోవాలి. వంటివే వాళ్ల మైండ్ మొత్తం



నిండి ఉంటాయి. కానీ, చిట్ల దివాకర్ తపన అదికాదు. ఆయనది సరికొత్త ఆవేదన. ప్రజలం దరికీ, సమాజానికి, ముఖ్యంగా ప్రకృతికి సంబంధించిన ఆలోచన. అదే.. ప్రజా సేవతో పాటు.. ఆధ్యాత్మిక భావాన్ని పెంచాలన్న తపన. తద్వారా



సమాజంలో మంచి మార్పు జరుగుతుందన్న ఆశయం. సమాజం మారాలంటే కేవలం రాజకీయాలు కాదు.. ఆలోచనలు కూడా మారాలి అంటారు దివాకర్. అనడమే కాదు.. దీనికోసం ఏదైనా చేయాలని ఎప్పుడూ తాపత్రయపడతారు.



# ఆధ్యాత్మిక సేవ



చాలామంది సేవ అంటే.. ఏదో ఒకసారి విరాళం ఇవ్వడం, లేదంటే ఎప్పుడో ఒక కార్యక్రమంచేయడం అనుకుంటారు. కానీ, దివాకర్ దృష్టిలో సేవ అంటే.. మనుషుల మనసుల్లో మార్పు తీసుకురావడం. అందుకే ఆయన ఆధ్యాత్మిక మార్గాన్ని అనుసరించాలని చెబతారు. ఆధ్యాత్మికత వల్ల సమాజంలో చెడు ధోరణులు తగ్గుతాయని, మనసులో భక్తి పెరిగితే, ఆలోచనలు స్వచ్ఛంగా మారతాయని, అదే నిజమైన సామాజిక మార్పు. అని తరచూ అంటూంటారు.



## మంచి మార్పుకు మార్గం

అయ్యప్ప మాలతో మంచి మార్పుకు మార్గం వేయవచ్చంటారు చిట్ల దివాకర్. ప్రతి సంవత్సరం కార్తీక, మార్గశిర మాసాల్లో అయ్యప్ప స్వామి మాల ధారణ సీజన్ ప్రారంభమవుతుంది. 41 రోజుల పాటు మాల ధారులు పవిత్ర నియమాలను ఆచరిస్తారు. ఆ కాలంలో వ్రతం, శుద్ధమైన జీవితం, నియమాలు, నియంత్రణ, సహనం, సమానత్వం వంటి వాటిని పాటిస్తూ ఉంటారు. ఈ వ్రతం ద్వారా మనిషి తనలో ఉన్న చెడు ఆలోచనలు దూరం చేసుకోగలుగుతాడని దివాకర్ గాఢంగా నమ్ముతారు. అయ్యప్ప మాల వేసినవాళ్లలో మంచి ఆలోచనలు పెరుగుతాయని, చెడు అలవాట్లు తగ్గుతాయని, ఫలితంగా మొత్తం సమాజంలో శాంతి పెరుగుతుందని చెబుతారు. అందుకే ఈ మార్గాన్ని కేవలం వ్యక్తిగతానికో, భక్తి భావానికో మాత్రమే పరిమితం చేయకుండా, సమాజ సేవగా మార్చారు చిట్ల దివాకర్.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

2023 సంవత్సరంలో ప్రగతినగర్ లోని మిత్రానగర్ లో ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అయ్యప్ప మాలధారుల కోసం ప్రత్యేకంగా ఉచిత అన్నదానం కార్యక్రమం ప్రారంభించారు దివాకర్. ఇది చిన్న కార్యక్రమం కాదు. రోజూ వందల మందికి భోజనం పెట్టేవారు. పూర్ణ భక్తి వాతావరణంలో భిక్ష అందించేవారు. ఎలాంటి భేదభావం లేకుండా సేవ చేసేవారు. మొదటి సారిగా ఆ సంవత్సరం 45 రోజుల పాటు నిరంతర అన్నదానం జరిగింది. చాలామంది ఒకసారి ఇలాంటి కార్యక్రమం నిర్వహించి ఆపేస్తారు.కానీ, దివాకర్ టీమ్కు సేవ ఒక నిరంతర సంకల్పం. అందుకే 2025లో కూడా మళ్లీ అదే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం ప్రాంగణంలో అన్నదానం కొనసాగించారు. అయితే, ఈ యేడాది 32 రోజుల పాటు మాత్రమే మాలధారులకు భోజన సేవ చేయగలిగారు. ఎందుకంటే.. ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఉత్సవాల సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి అంతరాయం కలుగుతుందనే ఉద్దేశ్యంతో ఆలయ కమిటీ అభ్యర్థన మేరకు 32 రోజులతో ఈ నిత్య భోజన సేవను నిలిపేశారు. ఇది కూడా మన వల్ల ఇంకెవరూ ఇబ్బంది పడవద్దనే వారి శ్రద్ధకు నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

## దివాకర్ టీమ్ - సేవలో సహచరులు

ఏ గొప్ప కార్యం ఒక్కరి వల్లనే జరగదన్నది అందరికీ తెలిసిందే. అయితే, ముందుండి నడిపించే నాయకుడే చిట్ల దివాకర్. ఆయనతో పాటు ఒక బలమైన సేవా బృందం ఉంది. ఆయన సేవా బృందంలో సురేంద్ర కుమార్ యాదవ్, వెంకటరావు యాదవ్, సుబ్రహ్మణ్యం. యుగేందర్ రెడ్డి, శివకుమార్, గోవింద్ యాదవ్, మహమ్మద్, ఓంకార్ ఇలా వీళ్లంతా దివాకర్ వెన్నంటే ఉంటూ ఆయన ఆశయాలు, లక్ష్యాల గురించి తమ వంతు సహకారం అందిస్తున్నారు. వీళ్లందరూ దీక్షాధారణ సమయంలో చేసిన నిత్యాన్నదానం జరిగినన్ని రోజులు ఉదయం నుంచి రాత్రి దాకా





తమ సమయాన్ని వెచ్చించారు. వంట ఏర్పాట్లు, భోజనాలు వడ్డింపు వంటివన్నీ ఒక సేవా యజ్ఞంలా కొనసాగింది.

## దివాకర్ మస్తిష్కంలో ఉన్నది ఇదే

సమాజంలోని మనుషుల్లో కోపం ఎక్కువవుతోంది, అసహనం పెరిగిపోతోంది. వ్యసనాలు చుట్టుముడుతున్నాయి. ఈ అన్నిటికీ మూలం మనసు దారి తప్పడమే అంటారు చిట్ల దివాకర్. దీనికి ఆధ్యాత్మికతే మందు అని బలంగా నమ్ముతారు. అయ్యప్ప మాల ధారణ ద్వారా శరీరం క్రమశిక్షణ నేర్చుకుంటుందని, మనసు శాంతి పొందుతుందని, అది కుటుంబంలో మార్పు తెస్తుందని, కుటుంబ మార్పు క్రమంగా సమాజ మార్పుగా వృద్ధి చెందుతుందని దివాకర్ తన స్థాయిలో ప్రవచిస్తారు. అదే తన సిద్ధాంతమని చెబుతారు.

## రాజకీయ ప్రయాణం - ప్రజల్లో నమ్మకం



చిట్ల దివాకర్ ఇప్పటికే ఒకసారి జీహెచ్ఎంసీ కార్పొరేటర్గా పనిచేశారు. ప్రజల మధ్య ఉండి సేవ చేసిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్లీ వచ్చే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ప్రగతినగర్ నుంచి పోటీ చేస్తున్నారు. కానీ, అతని ప్రచారం కేవలం మాటలు, హామీలకే పరిమితం కాదు. సేవతోనే గుర్తింపు వస్తుందంటారు. ఈ మొత్తం ప్రయాణం చూస్తే ఒక విషయం స్పష్టంగా



అర్థమవుతుంది. చిట్ల దివాకర్ కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. అలా అని కేవలం భక్తుడు కూడా కాదు. ఆయన సేవను జీవన లక్ష్యంగా మార్చుకున్న వ్యక్తి అని చెప్పొచ్చు. ఐటీ రంగం నుంచి వచ్చిన క్రమశిక్షణ, ఆధ్యాత్మిక మార్గం నుంచి వచ్చిన శాంతి, ప్రజాసేవ నుంచి వచ్చిన అనుభవం.. ఈ మూడు కలిసి ఒక ప్రత్యేకమైన, వినూత్నమైన నాయకుడు కళ్లముందు తిరగాడుతున్నాడు. సమకాలీన రాజకీయాలు చూస్తే.. ప్రచారం ఎక్కువ, సేవ తక్కువ. కానీ ప్రగతినగర్లో దీనికి భిన్నమైన పరిస్థితులు తయారు చేశారు చిట్ల దివాకర్. సాఫ్ట్వేర్ నుంచి సర్వీసు వరకు.. అయ్యప్ప మాల నుంచి సమాజ మార్పు వరకు.. అన్నదానం నుంచి ప్రజల హృదయాల్లో స్థానం వరకు తనదైన ముద్రను వేసుకున్నారు.

అనిల్ కుమార్ కుంట....
సందేశ్ మీడియా...
93933 44405